Namasthe Telangana Dt 28/03/18.

నమస్తే తెలంగాణ [ హైదరాబాద్ ] బుధవారం 28 మార్చి 2018



# సొంత ఖర్చుతో మెట్రో

**62 కిలోమీటర్లు**

చ్ఈఎల్ నుంచి లక్డీకాపూల్
నగర్ నుంచి మియాపూర్ వరకు
2 కి.మీ.
లు– ఎల్‌బీనగర్ మెట్రోస్టేషన్ల అనుసంధానం
.మీ.
దుర్గం నుంచి శంషాబాద్:
7 కి.మీ.
చనలు

**023 కోట్లు**

**హైదరాబాద్, సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:**

విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో మెట్రో సేవలను మరింత విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. నగరంలో పలుమార్గాలను కలుపుతూ రెండోవిడుత మెట్రో నిర్మాణానికి కసరత్తు ప్రారంభించింది. రెండు కారిడార్లుగా నిర్మించనున్న రెండోవిడుత మెట్రోను సొంతఖర్చులతోనే చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. ఈ విడుతలో మొత్తం 62 కిలోమీటర్ల మేర మెట్రో సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు భారీకసరత్తు ప్రారంభించింది. హైదరాబాద్‌లో మొదటి విడుతలో మూడు కారిడార్లు కలిపి మొత్తం 72 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణాన్ని పబ్లిక్, ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో చేపట్టిన విషయం తెలిసిందే. రెండోవిడుత మెట్రోను మాత్రం హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్)తోపాటు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) భాగస్వామ్యంతో ప్రభుత్వమే స్పెషల్ పర్పస్ వెహికల్(ఎస్పీవీ) ప్రాజెక్టుగా నిర్మించాలని ప్రణాళికలు తయారుచేసింది. రెండో విడుతలో రెండు కారిడార్లుగా నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.



## 4వ కారిడార్‌లో 3 మార్గాలు..

బీహెచ్ఈఎల్ నుంచి లక్డీకాపూల్, మైత్రీనగర్ నుంచి మియాపూర్, ఎల్బీనగర్–నాగోలు మెట్రోస్టేషన్ల అనుసంధానాన్ని నాలుగో కారిడార్ కింద చేపట్టాలని ప్రతిపాదించారు. ప్రాజెక్టును ప్రారంభించిన నాటినుంచి ఐదేండ్లలోపు నిర్మాణాన్ని పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. నాగోలు, ఎల్బీనగర్ మెట్రో స్టేషన్లను అనుసంధానిస్తే మెట్రో ప్రయాణానికి అనుకూలంగా ఉంటుందని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ రెండు స్టేషన్లను కలుపుతూ మెట్రోను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాలుగో కారిడార్ నిర్మాణానికి రూ.9,378 కోట్లు ఖర్చవుతుందని హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) అంచనాలు తయారుచేసింది.

**బీహెచ్ఈఎల్ నుంచి పాత ముంబై హైవే మీదుగా లక్డీకాపూల్ వరకు, మైత్రీనగర్ నుంచి మియాపూర్ వరకు 26.2 కి.మీ., ఎల్బీనగర్, నాగోలు మెట్రోస్టేషన్ల మధ్య 5.1కి.మీ. ఒక కారిడార్‌గా, రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు వరకు 30.7కి.మీ. మరో కారిడార్‌గా నిర్మాణం చేపడుతారు.**

## రూ.4,645 కోట్ల అంచనాతో ఐదో కారిడార్..

ఐదో కారిడార్‌ను రాయదుర్గం నుంచి బయోడైవర్సిటీ పార్కు, అక్కడ్నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 30.7 కిలోమీటర్లు ఉండే ఈ మార్గానికి రూ.4,645 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసింది. హైదరాబాద్‌లో మొదటి విడుత72 కిలోమీటర్ల మెట్రో రైలును ఎలివేటెడ్ కారిడార్(పిల్లర్ల మీదుగా)లో నిర్మించిన విషయం తెలిసిందే. అయితే రెండో విడుతలో మాత్రం మెట్రోరైలు నేలమీదే ప్రయాణించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఎలాంటి పిల్లర్లు నిర్మించకుండా రెండోవిడుత మెట్రోను అభివృద్ధి చేయనున్నట్టు సమాచారం. ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలపై అధికారులు పెద్దఎత్తున కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. పన్నులు, ఇతరత్రా రుసుముతో కలిపి ఎక్స్‌ప్రెస్ కారిడార్‌కు అయ్యే ఖర్చులో కేంద్రం వాటా 8 శాతం కాగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా 22 శాతం ఉండనున్నది. మిగిలిన 70 శాతం ఈక్విటీ షేర్లు, తదితర రూపాల్లో సేకరించాలని ప్రభుత్వం యోచిస్తున్నది.



**రాజధానిలో ఇప్పటికే మూడు కారిడార్లలో మెట్రో రైలు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇందులో ముప్పై కిలోమీటర్ల మేర మెట్రో రైలు పరుగులు తీస్తుండగా, వచ్చే జూన్ నాటికి శిల్పారామం వరకు అందుబాటులోకి రానున్నది. మూడోకారిడార్‌ను కూడా ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తిచేసేందుకు ముమ్మరంగా పనులుచేస్తున్నారు.**





## ఐటీహబ్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు గ్రోత్‌కారిడార్!

విస్తరణలో భాగంగా రెండోదశలో చేపట్టనున్న మెట్రోప్రాజెక్టు నగర రూపురేఖలను సమూలంగా మార్చనున్నదని భావిస్తున్నారు. రాయదుర్గం నుంచి శంషాబాద్ వరకు 30.7 కిలోమీటర్ల మేర నిర్మించనున్న మెట్రో కారిడార్‌తో ఎయిర్‌పోర్ట్ నుంచి రాయదుర్గం వరకు ఊహించనంత అభివృద్ధి జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఢిల్లీ మెట్రోరైలు కార్పొరేషన్ లిమిటెడ్ (డీఎంఆర్‌సీఎల్) ఇచ్చిన ప్రిలిమినరీ ప్రాజెక్టు రిపోర్టు(పీపీఆర్)ప్రకారం రెండోదశ మెట్రోరైలుకు సమాంతరంగా అధునాతనమైన అంతర్జాతీయస్థాయి టౌన్‌షిప్‌లు రానున్నాయి. మెట్రోకు సమీపంలో షాపింగ్‌మాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్‌లను నిర్మించనున్నారు. ప్లాన్, బిల్డ్, మెయింటేన్, ఆపరేట్, డిజైన్, డెవలప్, రన్, ఫెసిలిటేట్, లీజు పద్ధతిన ఎయిర్‌పోర్టుకు కనెక్టివిటీ చేయడంతోపాటు హైదరాబాద్‌తోపాటు ఇతర నగరాలకు కనెక్టయ్యేలా ఇక్కడి టౌన్‌షిప్‌లను నిర్మించనున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఐటీ పరిశ్రమలకు కనెక్టయ్యేలా నిర్మిస్తున్న రెండోదశ ఐటీ పరిశ్రమల అభివృద్ధికి మరింత ఊతం ఇవ్వనున్నది. దేశం చూపును తనవైపు తిప్పుకున్న రాష్ట్ర ఐటీపరిశ్రమ మరింత అభివృద్ధి సాధించనుంది.ఫార్మా ఎగుమతులకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్ ఈ ప్రాజెక్టు పూర్తయితే ఫార్మా రంగం మరింత విస్తరణకు నోచుకోనున్నది.